
# ఊరు బ్రతుకుతది

చావా శివకోటి



రాంచంద్రానికి గుండెపోటు వచ్చింది.

పల్లె నుంచి ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చేలోపు అది కాస్తా గుట్టుచప్పుడు చేయకుండా ఆగిపోయింది.



ఇంకా 'గుటుకు' ఉందేమోనని ఆసుపత్రికి తీసుకొచ్చి, అర్ధరాత్రయినా పెళ్ళాం ప్రక్కలో విశ్రాంతగా తొంగొని ఉన్న డాక్టరును అకస్మాత్తుగా కొంపలు మునిగిపోయినట్లు లేపి చచ్చినోడి కాడకు తీసుకొచ్చి, పరీక్ష చేయించి, చచ్చాడని నిఖార్సుగా తేల్చుకుని ఇక తీసుకొని పోతాం" అని బయలుదేరేసరికి ఎవ్వడో పుల్లెగండు వెధవ "రాంచంద్రం ఆత్మహత్య చేసుకున్నాడు" అని పోలీసోళ్ళకు చెప్పాడట. అంచేత "ఇది ఆత్మహత్యో సహజమైన చావో? తెల్సుకుని తీరాల్సిందేనని" పట్టుబట్టి, రోడ్డుదాకా వచ్చిన శవాన్ని తిరిగిలోనికి తీసుకెళ్ళి, పోస్టుమార్టం డాక్టర్ని పిలిపించి 'కోత తతంగం' నడిపాక వదిలారు. ఆ తరువాత రాంచంద్రం శవాన్ని ఊళ్ళోకి తీసుకెళ్ళారు. వరండాపై పడుకో బెట్టారు తలాపిన ఓ దీపం వెలిగించారు.

ఇప్పటికి రాంచంద్రం ప్రయాణం రెండు రోజులు పూర్తి చేసుకుంది. బంధువులూ వగైరాలు రెండు రోజులుగా ఏకబిగిన ఏడ్వడం మూలంగా శవం ఇంటి ముందుకొచ్చాక శోషవచ్చినట్లు పడిపోయారు.

బ్రతికి ఉండగా ఏడ్పించి ఎట్టమన్ను చెయ్యటం కాదు. ఈ త్రాష్టుడు చచ్చికూడా అంతకి ఇబ్బడిగా ఏడిపిస్తున్నాడు అని కొందరు బయటకే అనుకున్నారు ముక్కులు చీత్తూ.

రామచంద్రయ్య శవం పైన ఓ తెల్లదుప్పటి కప్పారు.

ఇరవై సంవత్సరాలుగా "ఎక్స్" పార్టీలో ఉండి అతి నిరంకుశంగా ఆ పార్టీకి సేవలుచేసి, మరో పార్టీ పుట్టటానికి వీలులేకుండా చేసాడు. కనుక ఆ పార్టీవాళ్ళు వాళ్ళ జండాను ఈయనపై కప్పేందుకు తీసుకొచ్చి, ఓ దండ మెడలో పారేసి జండాను కప్పి శ్రద్ధాంజలి లాంటిది పటించి గౌరవ సూచకంగా జైకొట్టి వెళ్ళిపోయారు. ఈలోపు రామచంద్రం చావుదలకు ముందు చేరిన పార్టీవాళ్ళు తమ జండాను ఊరేగింపుగా తీసుకొనివచ్చి శవంపైన ఉన్న జండాను తీసివేసి ప్రస్తుతం చివరి శ్వాస ఉన్నపుడున్న పార్టీ తమదే కనుక తమకే ఆయన్ను గౌరవించుకొనే హక్కూ అధికా

సమూ ఉన్నాయని ఓ పది నిమిషాలు ప్రసంగాలు చేసి వాళ్లు దండలువేసి దీన్ని కప్పి వాళ్ళ పార్టీ నినాదాలు ముమ్మరంగా చేసి వెళ్ళిపోయారు.

ఎన్నో ఏళ్ళుగా రామచంద్రం ఇంటి దాపులోనే నివసిస్తున్న రాంరెడ్డికి ఉత్పన్నమైన ఈ పరిస్థితి అర్థమై భయంతో బిక్కచచ్చిపోయాడు. ఈ భూమిలో జీవి పుట్టిన నాటి నుంచీ బలవంతుడిదే రాజ్యం రామచంద్రం బలంతోనే ఇరవైఏళ్ళు ఒక పార్టీలో ఉన్నాడు. పదవుల తిరకాసులో పై వాళ్ళకు 'ధమ్కీ' ఇవ్వామనుకొని పాతచొక్కాను మార్చినట్టు పార్టీని మార్చాడు. ఇరవై ఏళ్ళు తన బిడ్డల్లా పెంచిన పార్టీని ముండాలుగా నరికేందుకు ప్రయత్నించాడు. ఈయనంటివాడు ఈయనుండగా ఆ పార్టీలో పుట్టి ఎదగలేక పోయాడు గనుకే నిజంగానే పాపం ఆ పార్టీ అనాథగా దిక్కుల వైపు ఆర్తనాదాలు చేసి చూసింది.

అప్పటిదాకా అణచి కాలరాచిన వాళ్ళను వెనకేసుకొని ఒక్కవేవేగా దీనికి కారణం. ఇక మీరు కక్ష తీర్చుకోండి' అని అమాయకులపైన ఉసిగొల్పి అనేక ఘోరాలు జరిపేందుకు కారకుడై వీళ్ళకు పూజనీయుడూ నాయకుడు అయ్యాడు.

అయితే.

రామచంద్రయ్య చచ్చాడని తెలిసాక పాతపార్టీకి ధైర్యం పెరిగింది. కొత్తగా చేరిన పార్టీకి వెన్నుముక విరిగిపోయినట్లయింది.

అంటే.

దాదాపు కొత్తబలంతో ఎక్స్ పార్టీ అప్పటిదాకా ఉన్న పవరు బలంతో కొత్తపార్టీ 'రామచంద్రం శరీరానికి ఏ గుడ్డకప్పాలి? అన్నదానిపైన తెగబడి మొహరించి ఎదిరించినయి.

బ్రతికిఉన్నవాళ్ళు ఎందరు ఈ మారణ హోమంతో చచ్చినా ఏం లెఖలేదు. కానీ "ఆ పీనుగ పైన తమ గుడ్డ ఉండాలి."

అలాగే ఈ పీనుగ ఊరంతా ఊరేగాలి.
తగలేసాక
ఆడ కట్టే సమాధిపైన
తమ జండా ఎగరాలి " అంతే
శవం వరండాలోనే ఉంది
ఊళ్ళో రణభేరి మ్రోగింది.
తలలు పగిలిపోతున్నాయి.
కాళ్ళు చేతులూ విరిగి క్రిందబడుతున్నాయి.
కొంపలూ గడ్డివాములూ తగలెట్టుకున్నారు.
నాటు బాంబులు కూడా ఊళ్ళో మ్రోగినాయి.
ఇది ఇలా రావణకాష్టంలా ఉండగానే.
పోలీసులు హడావుడిగా వచ్చి వ్యాను దిగి
పరిస్థితి భయానకంగా ఉంధడాన అర్థంగాక.

'ఫైర్ ఓపెన్ చేస్తున్నాం 'బజార్లలో ఎవ్వరూ [illegible]ంచవద్దు, గుంపులోద్దు' అని చిన్న మైకుల్లో అరచి [illegible] వాళ్ళు "అదుపు" అమలయిందో లేదో అర్థంగాక ఊళ్ళోకి నడుస్తూ వీళ్ళకున్న భయం [illegible]వానికి ఫైర్ ఓపెన్ చేసారు.

ఈ పేరుతో అయిదారుగురు పోయారు.

కోట్లాటయితే తాత్కాలికంగా ఈ తుపాకీ మోతలు వినిపించాక ఆగింది. రగులుకున్న మంటలు మాత్రం ఆరడానికి వాళ్లు ఫైరింజన్లు పనిచేసినా ముప్పయి గంటలు పట్టింది.

వరండాలో ఉన్న రాంచంద్రం శవం వంటిపైన ఉన్న గుడ్డ కూడా ప్రక్కనున్న వామి తగలబడడాన అంటుకొని తగలడిపోయింది.

శవమూ కమిలింది చాలా భాగం.

నడి ఊళ్ళో శవం తగలడడం ఊరికి అరిష్టమని భయపడి ఇంట్లో వాళ్ళే శ్మశానంలో తగలెట్టాల్సిన శవాన్ని ఇక్కడ తగలడకుండా ఆపారు.

మూడోరోజు ఇలా గడిచిపోయింది.

శవం నుంచి వాసన భరించలేనంతగా వెలువడడం ప్రారంభమైంది. ఎన్ని అగరుబత్తీలు ఎంత సెంటు దాని దుర్గంధం ముందు పనిచెయ్యలేదు. పాపంలా బయట కొస్తూనేఉంది.

పోలీసు సి.ఐ., ఎస్.ఐ. లు బాధితులనీ కాలిన వారినీ ఆసుపత్రికి పంపి చచ్చినవార్ని పోస్టుమార్టం చేయించీ, జరిగిన ఘటనల వరుసక్రమంలో రకరకాల సెక్షన్లలో ఇరు పక్షాలపైనా అనేక కేసులు నమోదు చేసీ హడావుడిగా ఊళ్ళోకొచ్చి శవాన్ని ఎవరో ఒకరు తగలేసుకోండి' అని మైకులో చెప్పారు. తగు భద్రత ఏర్పాట్లు ఉన్నాయనీ, గొడవలు రావని హామీ ఇచ్చాడు.

కాళ్ళు విరిగి చేతులు విరిగి చచ్చి, ఇళ్ళూ, వాములూ, తగలడి . పైగా కేసుల్లో ఇరుక్కొని ఉన్న ఉభయ పార్టీలలో ఏ ఒక్కటీ అసలీ మైకులోని మాటల్ని పట్టించుకోలేదు. కొంచెం టైమిచ్చి చూసి ఇంటోళ్ళనే తగలేసుకొమ్మన్నాడు యస్.ఐ.


వాళ్ళూ దాన్ని పట్టాలంటే భయపడి పోలీసుల బాధకు బండికట్టి, దాని పైకి శవాన్ని చేర్చి శ్మశానికి తరలించి తగలేసి పీడా వదలిపోయిందని చేతులు దులుపుకున్నారు.

శవం కాలాక పిండాలు పాడూ ఏం వదిలారో తెలీదుగానీ

ఏ పార్టీవాడి జండా ఆడి సమాధి కాడ ఎగరలేదు. అసలు సమాధి కట్టాలనే ధ్యాస ఎవ్వడికి రాలేదు.

తల మునకలయ్యేన్ని పోలీసు కేసులతో కూరుకపోయివున్న ఇరుపక్షాల జనం పార్టీ రహితంగా ఒక మాట మాత్రం అనుకున్నారు. 'చచ్చికూడా ఇట్లా చంపాడేందిరా దొంగ నంజాకొడుకూ' అని

'పోన్లే! ఇప్పటికయినా చచ్చాడు ఊరు బ్రతుకుద్ది' అన్నాడో వృద్ధుడు జనాన్ని జాలిగా చూస్తూ తృప్తిగా.





## మీనాక్షి శేషాద్రి సన్నబడుతోంది

సన్నగా సినిమాల్లోకి రావడం ఆపైన లావెక్కడం తరువాత సన్నబడడం ఎలాగా అని బాధపడడం— దాదాపు సినిమా హీరోయిన్లందరికీ అలవాటే! మీనాక్షి శేషాద్రి విషయం ఇందుకు భిన్నంగా వుంది. లావుగా (మరీ అంతకాదు) పరిశ్రమకు వచ్చి ప్రస్తుతం రోజు రోజుకీ సన్నబడిపోతోంది. సన్నబడకుండా లావుగానే వుండాలంటే ఏం చెయ్యాలో తెలియడం లేదంది.

ఏముంది? బాగా లావెక్కిన తారను చూసి ఏంతింటున్నావని అడిగితే పోలా!